విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 7, జనవరి 2024

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయాలి

: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

అనంతపురం, బుక్కరాయసముద్రం : కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ముఖ్య పథకాలు,కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, డీపీఓ ప్రభాకర్ రావు, తదితరులు హాజరయ్యారు.

గవర్నర్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువుగా వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూర్చేలా చూడాలన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల లక్ష్యం, 'గరీబ్ కళ్యాణ్ దేశ్ కా కళ్యాణ్' నినాదంతో సానుకూల మార్పు ద్వారా పౌరులను శక్తివంతం చేయడం, పేదలకు సేవ చేయడం, సమాజంలోని అట్టడుగు వర్గాలను గౌరవించడం, ప్రాథమిక మౌలిక సదుపాయాలను సృష్టించడం అన్నారు. పేదలు, దేశంలోని 80 కోట్ల మందికి పైగా పౌరులకు ఆహార భద్రత కల్పించడం, బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడం మరియు హక్కులను కాపాడడం, దివ్యాంగులకు సాధికారత కల్పించడం, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి హామీ ఇవ్వడం, గృహాలను అందించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు విద్యుత్, నీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించే పథకాలు, ఇవన్నీ అట్టడుగు స్థాయిలో విప్లవాన్ని తీసుకువచ్చాయి. పీఎం గరీబ్ కళ్యాణ అన్న యోజన కింద ఉచిత ఆహార ధాన్యాలు పంపిణీ చేయబడ్డాయన్నారు.

పీఎం జన్ ఔషధి కేంద్రాలలో బ్రాండెడ్ ఔషధాల కంటే 50 శాతం నుండి 90 శాతం తక్కువ ధరలకు - నాణ్యమైన మందులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచబడ్డా యన్నారు. పేద, వెనుకబడిన వర్గాల పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రోత్సహించడం, చదువుపై దృష్టి పెట్టడం వారి పోషకాహార స్థితిని మెరుగుపరచడం వంటి ప్రాథమిక లక్ష్యంతో, ప్రభుత్వంలో పిల్లలకు భోజనం అందించబడుతుందన్నారు. దేశం 100వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకునే 2047కి వచ్చే 25 సంవత్సరాలకు ముందున్న 'అమృత్ కాల్' స్వర్ణ దశలోకి ఇప్పుడు ప్రవేశించామని చెప్పారు.

కోనేరు రంగారావు సిఫార్సులు

అమలు చేయాలి

ఉపాధి పనులు ఆపకండి

సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం అనంతపురం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో వ్య.కాసం అధ్యక్షుడు రంగయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో వలసలు నివారించే ఉన్న ఊరిలోనే ఉపాధి హామీ పని దినాలు పెంచి పనులు కల్పించాలన్నారు. ఉపాధి పథకంలో జరుగుతున్న అక్రమాలను ఎండగట్టాలని చెప్పి అలాగే కరువు దృశ్య రాష్ట్ర ప్రభుత్వం 50 రోజులు పని దినాలు అదనంగా పెంచిందన్నారు. కానీ బడ్జెట్ కేటాయించడంలో విఫలమైందన్నారు. వెంటనే పెంచిన పని దినాలకు బడ్జెట్ కేటాయించి పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలు పైన ఉద్యమించాలన్నారు. ముఖ్యమంత్రి గ్రామీ ణ ప్రాంతాలలో ఇల్లు లేని నిరుపేదలకు లక్షలాది ఇల్లు ఇచ్చినారని చెప్పుకుంటున్నాడు తప్ప ఎక్కడ కూడా ఇంగ్లీష్ పదాలు ఇచ్చినట్టు దాతలు లేవు ఏదో కొద్దో గొప్పో ఇచ్చిన అవి కూడా వైసీపీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారన్నారు. నిజమైన నిరుపేదలకు ఎక్కడ ఇల్లు దక్కలేదు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో దళిత గిరిజన వాడలలో వసతులు కల్పిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అన్యాయం చేసిందని అన్నారు. ఇల్లు స్థలాలు ఇవ్వాలని కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు పరచాలని దళిత గిరిజన వాడల్లో మౌలిక వసతులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 24వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఉపాధి కూలీలు, ఇల్లు స్థలాలులేని, ఇల్లు లేని నిరుపేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్య.కాసం. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డిపెద్దయ్య, సహాయ కార్యదర్శులు బీటీ తిరుపాలు, బండారు శివ,ఏం బి చిన్న రాయుడు పాల్గొన్నారు.

గవర్నర్ నజీర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం జేఎన్టీయూలోని అతిథి గృహంలో శనివారం జిల్లా పర్యటనకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ ఎం.గౌతమి, సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ సి.నాగరాణి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ డా. జింక రంగ జనార్ధన, డిఐజి ఆర్.ఎస్.అమ్మిరెడ్డి, ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.హేమ చంద్రారెడ్డి పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, రిజిస్ట్రార్ శశిధర్, ఆర్డీవోలు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ లు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత అధ్యక్షుడికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాప్తాడు: రామగిరి మండలం తెలుగు యువత మండలాధ్యక్షుడు లింగా శ్రీధర్ నాయుడుకు మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురంలోని మాజీ మంత్రి నివాసంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేశారు. అదేవిధంగా రామగిరి మండలం ఆర్. కొత్తపల్లి, ఎగువపల్లి, ముత్యాలంపల్లి, పీఆర్ కొట్టాల, దుబ్బార్లపల్లి, పేరూరు, పెద్ద కొండాపురం గ్రామాల్లో శనివారం సాయంత్రం శ్రీధర్ నాయుడు పుట్టినరోజు వేడుకలను టీడీపీ కార్యకర్తలు నిర్వహించారు. కార్యక్రమంలో కురువ సాధికారత రాష్ట్ర కన్వీనర్ గంగలకుంట రమణ. సూర్యనారాయణ, ముట్టాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలసిన డి.ఐ.జి, ఎస్పీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్.ఎస్ అమ్మిరెడ్డి , ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం జెఎన్టీయు అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేశారు.

తప్పులు లేని ఓటరు జాబితా కావాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి తప్పులు లేకుండా పారదర్శకంగా ఓటర్ జాబితా తయారు చేయాలని టిడిపి, కాంగ్రెస్, బిజెపి, జనసేన, వైసిపి పార్టీల నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీధర్ మూర్తి అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపికి చెందిన మల్లికార్జున, తిప్పయ్య మాట్లాడుతూ ఆన్లైన్లో కొత్తగా ఓటర్ నమోదు చేసుకున్న వారికి సంబంధించి ఎక్కువ శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయని వాటికి కారణాలను తెలపాలన్నారు ఎక్కడ పొరపాట్లు జరగాయో తెలిపి మరోసారి దరఖాస్తు అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్, జనసేన, సీపీఎం, పార్టీల నాయకులు మాట్లాడుతూ బీఎల్వోల పనితీరు పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, సిపిఎం నాయకులు రంగారెడ్డి, మధుసూదన్ నాయుడు, టిడిపి నాయకులు మల్లికార్జున, తిప్పయ్య, కాంగ్రెస్ నాయకులు సోనియా సీన, బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి...

రాష్ట్ర ప్రభుత్వానికి గుంతకల్లులో శవయాత్ర..

విశాలాంధ్ర-గుంతకల్లు: ప్రజా ప్రతినిధులు పోటీ కార్మికులతో పనిచేయించాలని చూస్తే అడ్డుకుంటామని హెచ్చరించిన ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్కటే అని పాడెకట్టి శవయాత్ర నిర్వహిస్తుంటే కార్మికులు పోలీసుల మధ్య తోపులాట జరిగింది,అయినా కూడా పోలీసులను తోసివేసి శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మికులు కోరుతోంది గొంతెమ్మ కోర్కెలు కాదని ముఖ్యమంత్రి గారు పాదయాత్రలో ఇచ్చిన హామీలని మాత్రమే నెరవేర్చమని అడుగుతున్నామన్నారు. మాట మార్చము-మడమ తిప్పమన్న ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే మాట మార్చారన్నారు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలుచేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కలే అని మాట్లాడుతున్న సజ్జల ఇతర మంత్రులు వారు ఎన్ని లక్షల వేతనం తీసుకుంటున్నారో తెలపాలన్నారు, కార్యక్రమంలో ఎఐటియుసి గుంతకల్ అధ్యక్ష,కార్య దర్శులు సురేష్, ఈశ్వ రయ్య, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొండయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

వెంటనే రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-కదిరి: మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలంటూ స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి టవర్ క్లాక్, వేమారెడ్డి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, మీదుగా శిబిరం వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లం రాజేంద్రప్రసాద్ మద్దతు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లం రాజేంద్రప్రసాద్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్మా చట్టం, జిఒ 2ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: 26 రోజులుగా అంగన్వాడి వర్కర్లు సమ్మెలో భాగంగా హీరేహాల్ మండల కేంద్రంలో సమ్మెను యధావిధిగా కొనసాగిం చారు. మధ్యాహ్నం భోజనాలను ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఆరు బయట కూర్చొని భోజనం చేశారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు గోవిందమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించ కుండా బెదిరింపులకు పాల్పడడం ఎస్మ ప్రయోగిస్తాం అని జీవో నెంబర్ 2 విడుదల చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అయ్యా మా సమస్యలు పరిష్కరిం చండి అని గత 26 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న పట్టించుకోకుండా ఈ సమ్మెను అణిచివేయడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేయడం చాలా దుర్మార్గమని, మీరు ఎంత నిర్బంధ విధించిన సమస్యలు పరిష్కరించకపోతే మా సమ్మె విరమించే ప్రసక్తే లేదన్నారు. ప్రధాన డిమాండ్లు నెకరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు రూప, అనురాధ, లలిత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్.లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జున, మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం..

: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ...

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం రూరల్ మండలం ఆలమూరు జగనన్న కాలనీ వద్ద త్వరలో టెక్స్టైల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్ పరిశ్రమలు ఏర్పాటు కానున్న ప్రాంతాన్ని శనివారం సాయంత్రం ఎమ్మెల్యేతోపాటు ఏపి ట్రేడ్ ప్రమోట్ కార్పొరేషన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ బి.ప్రతాప్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మొత్తం 11.35 ఎకరాల భూమిని ఏపి ట్రేడ్ ప్రమోట్ కార్పొరేషన్‌కు అప్పగించారన్నారు. ఇక్కడ టెక్స్టైల్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని... అవసరమైన షెడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు. ఇది సీఎం జగన్ ఆలోచన అని..జగనన్న కాలనీల్లో నివసించే వారికి ఆర్థిక ఆదాయ మార్గాలు చూపించాలనే ఉద్దేశంతోనే ఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జగనన్న కాలనీల్లోనూ ఇదేరకంగా టెక్స్టైల్ పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. భూములను అభివృద్ధి చేసి.. వనరులు సమకూర్చి.. వారంలోగా భూమిపూజ చేస్తామన్నారు. మహిళా సాధికారత కోసం సీఎం అనేక చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపుదాం..

-మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే ఎన్నికల్లో అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి..మరో నాలుగు నెలల్లో ప్రజల మెచ్చే టీడీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకుందామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ బీసీ నాయకులతో కలసి ఆమె మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల 9 నెలలపాటు ప్రజలు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలని చూసాం కానీ ప్రజలను బాధించిన ఇలాంటి ప్రభుత్వాలను ఎప్పుడూ చూడలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనలో కష్టాలు అనుభవించారన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను సైతం నాశనం చేసే విధంగా జగన్ పాలన సాగిందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలపై దాడులు చేస్తూ సాగిన పాలన రాష్ట్ర ప్రజలకు చీకటి రోజులను మిగులుస్తాయని ఆమె అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు చేపట్టిన రా .. కదలిరా.. సభల ద్వారా, ఆ సభలకు వస్తున్న జనవాహిని చూసి తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదిలిపోతున్నాయన్నారు. సరిగ్గా వచ్చే మేనెల కల్లా చంద్రబాబు సీఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గంగులకుంట రమణ, గంతి శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీసీవైలో పలువురు చేరిక..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని బిసివై కార్యాలయం వద్ద శనివారం పుట్లూరు మండలం అరకటి వేముల గ్రామ నివాసులైన మీసాల నారాయణస్వామి ఆధ్వర్యంలో పలువురు గ్రామ ప్రజలు బిసివై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మీసాల నారాయణ స్వామి మాట్లాడుతూ బిసివై వ్యవస్థాపకుడు బోడె రామచంద్ర యాదవ్ సిద్ధాంతాలకు ఆకర్షితులమై ఎస్సీ ఎస్టీ బిసి ల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి తమ వంతు సాయంగా ఆయనకు అందివ్వడానికి బిసివై పార్టీలో చేరినట్లు చెప్పారు. అనంతరం బిసివై పార్టీలో చేరిన పలువురికి జిల్లా సమన్వయ సారధి డాబా రాజు యాదవ్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మండల మనోహర్ నాయుడు, లక్ష్మి నారాయణ రెడ్డి, రంగనాథ్, రత్నాకర్, కృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు..

విశాలాంధ్ర-కణేకల్లు: సొల్లాపురం గ్రామానికి చెందిన 50 వైకాపా కుటుంబాలు రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీ ప్రస్తుత ఎంపీటీసీ కేశవ రెడ్డి కుటుంబంతో పాటు ఇతర కుటుంబాలకు చెందిన నాయకులు 50 కుటుంబాలు తెదేపాలో చేశారు. కాలవ శ్రీనివాసులు పార్టీలోకి చేరిన వారికి కండువా కపస్పి సాదారంగా ఆహ్వానించారు. టీడీపీ గెలుపునకు కృషిచేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కనేకల్ మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: నారాయణపురం పంచాయతీకి చెందిన వైసిపి కార్యకర్తలు 20 మంది టీడీపీలోకి చేరారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి శనివారం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో అరాచక ప్రభు త్వాన్ని పారద్రోలడానికి అందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తామన్నారు.

ప్రశంసా పత్రాల అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ: రైతు విశిష్టతపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గోల్డ్ మెడల్స్, ప్రశంస పత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మమత, ఒకేషనల్ ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, ఎంఈఓ ఎర్రిస్వామి పాల్గొన్నారు.

పేకాట, గంజాయి, మట్కాపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-లేపాక్షి : పచ్చని పల్లెటూర్ల నుండి మండలాల వరకు ఎక్కడైనా పేకాట గంజాయి మటక అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సహించిన నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం వార్షిక తనిఖీలో భాగంగా లేపాక్షి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. గౌరవ వందనం అనంతరం స్టేషన్లోని లాకప్ కంప్యూటర్ గది వసతులను చూశారు. సచివాలయం మహిళా పోలీసులతో ముఖాముఖి నిర్వహించి పల్లెలలో పరిస్థితిపై ఆరాతీసి ఎప్పటికప్పుడు నిఘాపెట్టి సమాచారాన్ని సేకరించాలన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంతం కర్ణాటక సరిహద్దులో ఉండడం వల్ల అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా సిబ్బందిని కూడా అప్రమత్తం చేస్తామన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ప్రవేశించి అనుమానంగా ఉంటే వెంటనే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గొడవలలకు పాల్పడే వ్యక్తులపై ముందుగానే చర్యలు తీసుకునే విధంగా వృత్తి నైపుణ్యం సాంకే తిక పరిజ్ఞానంపై సిబ్బందికి అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కంజంక్షన్, రూరల్ సీఐ వేణుగోపాల్, లేపాక్షి ఎస్ఐ గోపి పాల్గొన్నారు..

నూతన పింఛన్ల పంపిణీ ..

విశాలాంధ్ర-యాడికి: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యాడికి ఎంపిడివో సమావేశ భవనంలో శనివారం నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించే రాజకీయ నాయకుడంటే జగన్ఆ ఉండాలని నిరూపించారన్నారు. జనవరి నుంచి రూ.3 వేల చొప్పున ఇచ్చేందుకు మాటను అమలుచేసి చూపించారని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్‌బాబు, మాజీ జెడ్పిటిసి వెంకట రామిరెడ్డి, ఈఓఆర్డి వెంకటేషులు, సర్పంచ్ పందు అనురాధ, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, తలారి నాగేష్, పందు శ్రీరాములు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు ప్రస్తావనకు రాని

సర్వసభ్య సమావేశం..

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం హాల్లో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం 11:30 నిమిషములకు ప్రారంభమైంది. ఈ సమావేశమునకు సర్పంచులు 19 మంది ఎంపీటీసీలు, 12 మంది వివిధ శాఖల అధికారులు హాజరు కావలసి ఉండగా సర్పంచులు నలుగురు, ఎంపీటీసీలు 6 మంది వివిధ శాఖలప్రభుత్వ అధికారులు హాజర య్యారు. గ్రామాలలో పనులు చేయించలేక తలెత్తుకొని ప్రజల మధ్య తిరగలేక పోతున్నామని ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. మంచినీటి సమస్య డ్రైనేజీ సిసి రోడ్లు,వీధి దీపాలు తదితర అనేక సమస్యలు పేరుకుపోయాయని, ప్రభుత్వం నిధులు విడుదల చేయక సమస్యలు పరిష్కరించలేక సతమత మవుతున్నామని సర్వసభ్య సమావేశాలకు దుమ్మాకొట్టిన సందర్భాలు ఉన్నాయని ప్రజాప్రతినిధులు వాపోతున్నారు, అధికారులు నివేదికలను, చదివి వినిపించారు. అధికారుల నివేదికలతో మాత్రమే సర్వసభ్య సమావేశం సరిపెట్టుకుంది. సమావేశానికి ఎంపీడీవో నిర్మల కుమారి, వైస్ ఎంపీపీ విజయ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం సిఐటియు పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో మున్సి పల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 12 రోజుల నుండి మున్సిపల్ కార్మికులతో కలిసి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టైనా లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోనికి రాక మునుపు మున్సిపల్ కార్మికులకు హామీలు ఇచ్చారు. ప్రభుత్వం వచ్చి దాదాపు నాలుగవ సంవత్సరం కావస్తున్న హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి మున్సిపల్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ప్లానింగ్ సిబ్బంది రామాంజనేయులు, గోపాల్, యాసిన్ మున్సిపల్ కార్మికులు వన్నూరప్ప, శంకర్, రాముడు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

అనంతలో జగన్ రెడ్డికి శవయాత్ర..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఒకవైపు చర్చలు జరిపి మరోవైపు పోలీసులతో దౌర్జన్యకాండ చేయిస్తున్న సీఎం జగన్ చచ్చిన శవముతో సమానమని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఎఐటియుసి అనుబంధం ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చిరంజీవి సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కార్పోరేషన్ కార్యాలయం ఎదుట శనివారం మున్సిపల్ వర్కర్ యునియన్ ఆధ్వర్యంలో కార్మికుల నిరవదిక సమ్మె నాల్గవ రోజుకు చేరింది. ముందుగా సీఎం జగన్ దిష్టి బొమ్మను శవ యాత్రగా నగరంలో ఊరేగించారు.సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సమయంలో పోలీసులు రంగప్రవేశంచేసి పలువురు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని,26 వేలు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారి సమస్యలు న్యాయమైన డిమాండ్లు మాత్రమే నన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రోజుల తరబడి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకవడంతో కార్మికులు సమ్మెలకు దిగాల్సి వచ్చిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి అనేక మార్లు తీసుకెళ్లినా కార్మికుల సమస్యల పైన నోరు మెదపడం లేదని మండిపడ్డారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి నేడు హామీని మరచి కార్మికుల పొట్టలు కొడుతున్నాడని విరుచుకు పడ్డారు. మున్సిపల్ కార్మికులకు 26,000 వేల నెలసరి జీతం, హెల్త్ అలవెన్స్ తోపాటు ఫిజికల్ వెన్స్ ఇవ్వాలని ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు గోపాల్, సహాయ కార్యదర్శి నాగరాజు, నాయకులు నాగేంద్రబాబు, శివకృష్ణ, తిరుమలయ్య, ఎర్రప్ప,రామాంజనేయులు, శంకర,ప్రసాద్,హసేన్,దేవమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 7, జనవరి 2024

ముస్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజులకు చేరుకుంది. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ పూర్తిమద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెను ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదన్నారు. పారిశుద్ధ్యం లోపించిన, ప్రజలు రోగాల బారిన పడిన, ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను మాత్రమే తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ లాజం, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు పెద్దన్న, గోవిందు, నాగార్జున, నరసింహులు, సాయి, మారెక్క పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా రవీంద్ర

విశాలాంధ్ర-తనకల్లు: ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మ్యానిటరింగ్ కమిటీ సభ్యునిగా మండల పరిధిలోని సింగిరి వాండ్లపల్లికి చెందిన బస్సెట్టి రవీంద్ర ఎన్నికయ్యారు. ఆర్ డి ఓ ఆఫీస్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వారి నుండి నియామక పత్రాన్ని ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ మెంబర్ గంగులయ్య ఆధ్వర్యంలో అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని నా ఎన్నికలకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గవర్నరును కలిసిన కలెక్టర్ అరుణ్ బాబు,..

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలోని కోడికొండ చెక్‌పోస్టులో గల రక్షా అకాడమీలో శనివారం గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లా పర్యటన సందర్భంగా బెంగళూరు నుండి రోడ్డు మార్గం ద్వారా అనంతపురం పోవు సందర్భంగా ఉదయం 9 గంటలకు జిల్లా సరిహద్దు ప్రాంతమైన రక్షా అకాడమీ నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎస్పీ మాధవరెడ్డి, పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్ పుష్ప గుచ్ఛాలు అందజేశారు.

నేడు రోడ్డు సురక్షితపై బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రం ద్వారా రోడ్డు సురక్ష జీవన్ రక్ష (రోడ్ సేఫ్టీ బైక్ అవేర్నెస్ ర్యాలీ) నువ్వు ఆదివారం ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారి సిస్టర్ రాధక్క తెలిపారు. ప్రయాణంలో ప్రతి క్షణం సురక్షితంగా ఉండాలని దీనిలో ప్రగతి ఉంటే అదే నిజమైన ప్రగతి అవుతుందని తెలిపారు. ఇటీవలే 6000 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ 500 మందికి అవగాహన అర్థం చేయించుటకే ఈ ర్యాలీని నిర్వహించామన్నారు. ఈ బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు.

సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: 26 రోజులుగా అంగన్వాడీ కార్మికులు, గత 12 రోజులుగా మునిసిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు న్యాయపరమైన సమస్యల కోసం సమ్మెలు చేస్తున్నామని, మా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని అంగన్వాడి సంఘం నాయకురాల్లు, మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగపు కార్మికులు పేర్కొన్నారు. శనివారం తమదైన శైలిలో పోరాటాన్ని ఉధృతం చేశారు. ఓవైపు పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట రెండు రోజులుగా దీక్షలు కూడా పూనుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై మండిపడ్డారు. తాము ప్రాణత్యాగానికైనా సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సరస్వతి, చంద్రకళ, పోతక్క, దీన, గోవిందమ్మ, మాంచాలని దేవి, అనిత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల భిక్షాటన.. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు 12వ రోజు రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా పట్టణంలోని ప్రధాన వీధులలో భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపులకు కార్మికులు భయపడేది లేదని దీటుగా సమాధానం చెప్పడమే మా లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గ చర్యలను చాటు కోవడం దారుణమన్నారు కార్యక్రమంలో నాయకులు రఫీ, మేకల బాబు, చెన్నకేశవులు వెంకటేశు దుర్గమ్మ, నర్సక్క, ముకుందా, అద్ర మహేష్, సురేష్, నాగరాజ్, రామాంజనేయులు, పరమేష్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉషశ్రీకి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పెనుకొండ:

పెనుకొండ నియోజకవర్గానికి రాష్ట్ర శిశు మహిళా సంక్షేమ శాఖ మంత్రి శనివారం పెనుకొండ నియోజకవర్గం తొలతగా విచ్చేశారు ఆమెకు ఈనెల రెండవ తేదీన వైఎస్ఆర్సిపి అధిష్టాన వర్గం పెనుగొండ నియోజకవర్గానికి పార్టీ ఇన్చార్జిగా వ్యవహరించాలని ప్రకటన ఇవ్వడంతో ఆమె నియోజకవర్గంలోకి విచ్చేసినందున కార్యకర్తలు ఉత్సాహంతో కియా వద్ద ఆమెకు ఘన స్వాగతం పలికారు ఆమె తొలత గేట్ ఆంజనేయస్వామి లో పూజలు నిర్వహించుకుని దర్గాలో పూజలు నిర్వహించుకుని అనంతరం రహదారులు భవనాలు అతిథి గృహం నందు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు పెనుకొండ నియోజకవర్గానికి విచ్చేయడం జరిగింది నాకు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం తెలిపినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నా అవసరం ఉన్నచోట పార్టీ పెనుకొండలో పోటీ చేయాల్సి ఉంటుందని తెలపడంతో ఇక్కడికి విచ్చేయడం జరిగిందని అందరినీ కలుపుకొని రాబోయే ఎన్నికలలో గెలిచి జగనన్నకు గిఫ్టుగా పెనుకొండ అసెంబ్లీని ఇస్తామని ఆమె తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా సర్పంచులు ఎంపీపీలు ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఇతర ప్రజాప్రతి నిధులు,ముఖ్య వైసీపీ నాయకులు కన్వీనర్లు జేసీఎస్ కన్వీనర్లు అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ముఖ్యంగా ఎమ్మెల్యే శంకర్నారాయణ తో కలిసి పనిచేస్తామని ఆయన సేవలను వినియోగించుకుంటామని అదేవిధంగా కార్యకర్తలను నాయకులను పరిచయ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించుకుంటామని ఎమ్మెల్యే శంకర్ నారాయణ అందుబాటులో లేనందున సోమవారానికి వాయిదా వేసి సోమవారం నుంచి ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సచివాల వ్యవస్థ ద్వారా డిపిటి వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు ఓటు వేస్తారని తెలిపారు.దారి పొడవున కార్యకర్తలు యాపిల్ మాలతో సన్మానించారు.

గోరంట్ల నుండి భారీగా తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: మంత్రి, పెనుకొండ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ మొట్టమొదటిసారిగా పెనుగొండకు విచ్చేయడంతో ఘనంగా స్వాగతం పలికేందుకు గోరంట్ల మండలం నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు దాదాపు 300 వాహనాలలో భారీగా పార్టీ జెండాలు ఏర్పాటు చేసుకొని తరలి వెళ్లారు, ఈ సందర్భంగా కదిరి రోడ్డులోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద నుండి పెనుగొండ వరకు పార్టీ జెండాలతో తరలి వెళ్లారు, గోరంట్ల ఉప సర్పంచ్ రాజారెడ్డి దాదాపు 35 వాహనాలు ఏర్పాటు చేసి నాయకులను,కార్య కార్తలను వాహనాలలో తరలించారు, అదేవిధంగా ప్రతి పంచాయతీ నుండి వాహనాలు తరలి వెళ్లాయి, పెనుగొండకు తరలిన వారిలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు గంపల రమణా రెడ్డి, అగ్రి చేర్మెన్ పోతుల రామకృష్ణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రఘు రామరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రకృద్దిన్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, సర్పంచులు అశ్వర్థరెడ్డి, నర్సిరెడ్డి, వాసునాయక్,వినోద్ కుమార్,నర్సింపల్లి పీవీ.శివారెడ్డి, పుట్టగుండ్ల పల్లి వెంకట శివారెడ్డి, ముసలిరెడ్డి, గంగాధర్,సంపత్, జొన్న ఆంజనేయులు, రామ చంద్ర రెడ్డి, అది, ప్రేమ్‌కుమార్, ఎంపీటీసీ ఓబులరెడ్డి, విక్రమ్‌కుమార్ రెడ్డి, గోవిందరెడ్డి, చంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ అశ్వర్థ రెడ్డి పాల్గొన్నారు.

సంక్రాంతి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు..

విశాలాంధ్ర-ధర్మవరం: మండలంలోని పట్టణ గ్రామీణ ప్రాంతాల పాఠశాలలకు ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 18 వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్రాంతి సెలవులను ప్రకటించడం జరిగిందని ఎంఈఓ రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. సంక్రాంతి సెలవుల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వారు ఎటువంటి పరిస్థితుల్లోనూ అదనపు, ప్రత్యేక తరగతులు నిర్వహించరాదని, ఒకవేళ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరిగి పాఠశాల ఈనెల 19వ తేదీన ప్రారంభించాలని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల ఏడవ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. పట్టణంలోని స్వాతి క్లినిక్ లో వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో, పుష్పగిరి కంటి ఆసుపత్రి- కడప వారిచే నిర్వహిస్తున్నామని, కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్లు చేయబడునని తెలిపారు. ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. క్యాంపు చైర్మన్గా శ్రీకాంత్ రెడ్డి-నేత్రాలయ ఐ క్లినిక్ ధర్మవరం వ్యవహరిసారని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి, రెండు జీవితాలలో వెలుగు నింపాలని తెలిపారు. మరిన్ని వివరాలకు రిజిస్ట్రేషన్ కొరకు సెల్ నెంబర్ 9440248192 లేదా 9959331224, 6303674828కు సంప్రదించాలని తెలిపారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర- ధర్మవరం: ఇటీవల అక్టోబర్‌లో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ జూడో పోటీలలో చిగిచెర్ల పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. మైనస్ 48 కేజీల వైట్ కేటగిరిలో శ్రీ నిత్య, మైనస్ 52 వైట్ కేటగిరీలో యశస్విని బంగారు పతకం సాధించారని, ఈ విద్యార్థులు ఈనెల ఆరవ తేదీ నుంచి పంజాబ్ లోని లూథియానాలో జరిగే జాతీయస్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హెచ్ఎం తోపాటు ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, సీనియర్ క్రీడాకారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డిపైని ఐక్యంగా ఓడిస్తాం

విశాలాంధ్ర- ధర్మవరం: నేటి వైసీపీ పార్టీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనితీరుపై స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు అసహనంలో ఉన్నారని, ఇప్పటికే పలు ఎమ్మెల్యేలు మంత్రులు ఆ పార్టీ వదిలి రావడం జరిగిందని, ధర్మవరంలో ప్రతిపక్షాలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి, ఎమ్మెల్యే కేతిరెడ్డిని తప్పక ఓడిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పార్టీలోనే తిరుగుబాటు మొదలైందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అపజయం తప్పదని జోష్యం తెలిపారు. అంతేకాకుండా కేతిరెడ్డిని ఓడించడమే మా లక్ష్యము అని వారు సవాల్ విసిరారు. జగన్ పని అయిపోయిందని, జగన్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు మూట, ముళ్ల సర్దుకొని పోవాల్సిందే అన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పనిసరిగా టిడిపి జనసేన ప్రభుత్వం రావడం ఖాయం అని తెలిపారు. ఒకపక్క అంగన్వాడీలు, మరొక పక్క మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తో కూడిన సమ్మెలు చేస్తూ ఉంటే వారిని ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేకపోవడం దారుణమని తెలిపారు. రక్తసంబంధం ఉన్న మహిళలను కూడా గౌరవించేది చేతకాదు గాని, పక్కవారిపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. సార్వత్రిక ఎన్నికలలో టికెట్ల కేటాయింపును చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నిర్ణయం చేసుకొని త్వరలో ప్రకటిస్తారని తెలిపారు.

చేనేత రంగాన్ని ఐక్యతతోనే సాధించవచ్చు

విశాలాంధ్ర-ధర్మవరం: దేశంలోనే వ్యవసాయం తర్వాత రెండవ స్థానంలో ఉన్న చేనేత పరిశ్రమను, వాటి ఉనికిని కాపాడుకోవాలని జాతీయ చేనేత మహిళ సభ్యురాలు జయశ్రీ పేర్కొన్నారు. శనివారం మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా చేనేత పరిశ్రమను ఆధారపడిన వారందరూ ఎన్నో సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కొంటూన్న తరుణములో పట్టు వ్యాపారస్తుల సంఘమును ఏర్పాటు చేసి, ఈ సంఘం ఆధ్వర్యంలో అఖిలభారత చేనేత కుల సంఘాల సమైక్య నేతృత్వంలో అన్ని కులాల వారిని ఇటీవల జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వహించి, చేనేత పరిశ్రమలు కాపాడుకొనుటలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి? ముందు తరాలకు ఎలా వెళ్లాలి? అన్న విషయాలను సమావేశంలో తెలపడం జరిగిందన్నారు. 21 కులాల ఐక్యతను కోరుకోవడమే మా యొక్క లక్ష్యము అని తెలిపారు.

టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో రామరాజ్యం..

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బికే పార్థసారథి

వాల్మీకి మహర్షి విగ్రహాన్నిఆవిష్కరిస్తున్న బీకే పార్థసారథి

విశాలాంధ్ర-పరిగి: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలలో రామరాజ్యం వెల్లి విరిసిందని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికే పార్థసారథి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కొడిగెనాహల్లి గ్రామపంచాయతీకి చెందిన కాలువ పల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులను చేసిన ఘనత కేవలం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే చెల్లిందని, బీసీలు, బడుగు బలహీన వర్గాలలో చైతన్య నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. బీసీలకు 20 శాతం రిజర్వేషన్ తెచ్చిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని, అనంతరం బీసీలకు 14 శాతం పెంచి మొత్తం 34% రిజర్వేషన్ కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ప్రస్తుతం ఉన్న వైఎస్ఆర్ ప్రభుత్వం బీసీల వెన్నెముక విరిచిందని, కనీసం బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన నిధులు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీలు..

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని నాయనిపల్లి క్రాస్ వద్ద బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరతలు శనివారం ఉదయం పరిశీలించారు. రానున్న పార్లమెంట్, శాసన సభ ఎన్నికలను దృష్టిలో ' ఉంచుకుని స్ట్రాంగ్ రూం, కౌంటింగ్కు సంబంధిం చిన కేంద్రాలను పరిశీలించారు. ఈ భవనాల్లో ఎలాంటి ఏర్పాటు చేయాలి... తీసుకోవాల్సిన జాగ్రత్తలు స్థానిక పరిస్థితుల గురించి ఆరా తీసారు. రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది వీరి వెంట ఉన్నారు.

రహదారి ప్రమాదాలపై అవగాహన అవసరం..

విశాలాంధ్ర-కదిరి: రహదారి ప్రమాదాల నివారణపై శనివారం విద్యార్థులకు మున్సిపల్ హైస్కూల్ వీవర్స్ కాలనీలో ఆర్టీవో వరప్రసాద్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం నాగరాజు మాట్లాడుతూ ప్రయాణంలో హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్, అతివేగం, రహదారి భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు హెల్మెట్లు విద్యాసామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కిషోర్ కుమార్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.

ఘనంగా శాంతినికేతన్ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర పెనుకొండ : స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం 46వ వార్షికోత్సవ సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 చంద్రశేఖర్ ఎంఈఓ 2 సుధాకర్ సబ్ జైలర్ అగజర్ హుస్సేన్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు ఈ పాఠశాల 45 వసంతాలు పూర్తిచేసుకుని 46 వసంతంలోకి అడుగు పెట్టిందని ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను ప్రయోజకులను చేయుటలో ఈ పాఠశాల ఉపాధ్యాయుల కృషి చేశారని తెలిపారు. గత పదవ తరగతి పరీక్షలలో మం డల ఫస్ట్ రాష్ట్రస్థాయి నాలుగవ ర్యాంకు మా పాఠశాల నుంచి మంచిర్యాంకుల సాధించారని విద్యకు క్రమశిక్ష ణకు పాఠశాల పెట్టింది పేరని ప్రధానోపాధ్యాయురాలు అరుణ తెలిపారు విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా చేశారు పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఉపాధ్యాయులను యాజమాన్యం ఘనం గా సత్కరించారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

రౌడీయిజం లేని ధర్మవరాన్ని నిర్మించడమే లక్ష్యం..

- ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్..

విశాలాంధ్ర-ధర్మవరం: రౌడీయిజం లేని ధర్మవరాన్ని నిర్మించడమే మా లక్ష్యం అని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్రలో మూడవరోజు శనివారం 32వ వార్డు పరిధిలోని సత్యసాయి నగర్ నుండి వారు ప్రారంభించి, గిర్రాజు కాలనీ, దుర్గా నగర్, సుందరయ్య నగర్, ప్రియాంక కాలనీ, ఎల్సికేపురం, 25వ వార్డు ఇందిరమ్మ కాలనీ వరకు పాదయాత్ర కొనసాగింది. పరిటాల శ్రీరామ్ తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కూడా పాల్గొనగా అడుగడుగునా పూల వర్షము, గజమాలతో స్వాగతాలు అక్కడి ప్రజలు పలికారు. పాదయాత్రలో సందర్భంగా దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కేతిరెడ్డి పై వారు ఫైర్ అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకే తాను పాదయాత్ర చేస్తున్నానని, నియోజకవర్గ సమస్యలన్నింటినీ నోటికి నూరు శాతం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నా చిత్తశుద్ధి ఏంటో ప్రజలే చూస్తారని తెలిపారు. పాదయాత్రలో ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ,రోడ్డు సమస్యలతో పాటు అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను శ్రీరాం దృష్టికి అక్కడి ప్రజలు తీసుకొని వచ్చా రు. మరోవైపు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులకు సంబంధించిన సుమారు నాలుగు కోట్ల రూపాయల డబ్బును పక్కదారి పట్టించినట్లు కూడా అక్కడి వారు తెలిపారు. విచారణ జరిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేకంగా కమిషన్ వేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దాదాపు టైలరింగ్ వృత్తిపై ఆధారపడిన 2000 మంది మహిళలు జీవిస్తున్నారని, రెడీమేడ్ షో రూములు అధికం కావడం వలన తమకు ఉపాధి లేకుండా పోతుందని మహిళలు బాధను వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు సమస్యలు తెలుపుకునేందుకు నా వద్దకు వస్తూ ఉంటే వైఎస్ఆర్సిపి నాయకులు బెదిరింపులకు గురి చేయడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులపై ఘాటైన వాక్యాలు చేశా రు. స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి చిల్లర రాజకీయాలు చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తే బాగుంటుందని వారు హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, పని కుమార్, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, పరిసే సుధాకర్, అంబటి సనత్, మారుతి స్వామి, బోయ రవిచంద్ర, అత్తర్ రహీం, తలారి చంద్రమోహన్ బాబు, బొట్టు కృష్ణ, చింతలపల్లి మహేష్, పాల్గొన్నారు.

26వరోజు అంగనవాడీల నిరవధిక సమ్మె

- సంఘీభావం తెలిపిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: అంగన్వాడీ ఉద్యోగులు 26 రోజులుగా చేస్తున్న తమ నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం ముదిగుబ్బ రెవెన్యూ కార్యాలయం ఎదుట నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగన్వాడీల దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు, ఈ మేరకు చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ నాలుగు వారాలుగా అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాల్సింది పోయి వారి నిరసన కార్యక్రమాలను అణచివేయడంలో భాగంగా అంగన్వాడీ సిబ్బందిపై యస్మా చట్టాన్ని ప్రయోగించడంలో భాగంగా శనివారం జీవో 2 జారీ చేయడం, అత్యంత దుర్మార్గపు చర్యని శ్రీనివాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే వైసీపీ ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా చట్టాన్ని రద్దుచేసి తద్వారా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు, లేనిపక్షంలో ఏఐటీయూసీ సీఐటీయూతో పాటు వామపక్షాల ఆధ్వర్యంలో, నిరంతర ఆందోళన కార్యక్రమం చేపడతామని సీపీఐ నాయకులు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, తుమ్మల చిన్నప్ప, ఈశ్వర నాయక్, ఆదినారాయణ ,వెంకటేశ్వర నాయక మంగలి శీన సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న బండల వెంకటేశు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 7, జనవరి 2024

తిప్పేస్వామికి టికెట్ కేటాయించాలి..

- విజయవాడ వెళ్లిన వైకాపా నేతలు

విశాలాంధ్ర - అగళి : ప్రస్తుత మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ ఎం తిప్పేస్వామికే మరోమారు టికెట్ కేటాయించాలని వందలాది మంది నియోజకవర్గం నుంచి విజయవాడకు శుక్రవారం తరలివెళ్లారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి తోపాటు తనయుడు దినేష్ ను శనివారం ఉదయం నుంచి మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఉండిపోయారు. ఈ సందర్భంగా మండల నాయకులు 2024వ సంవత్సరంలో జరుగు అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ వైఎస్ఆర్సిపి మడకశిర అభ్యర్థిగా డాక్టర్ ఏం తిప్పేసామికే టికెట్ను కేటాయించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి కి విన్నవించుకున్నట్లు నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జే సి ఎస్ కన్వీనర్ మహేంద్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బీదరమ్మ చంద్రప్ప,వైస్ ఎంపీపి గాయత్రి హేమంతరాజు సర్పంచులు సన్నమ్మ రంగప్ప, మంజుల నటరాజ్, కృష్ణప్ప, శివకుమార్, రామన్న సరస్వతి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు, డీలర్ లక్ష్మీకాంత తదితరులు ఉన్నారు.

ఎస్మా ప్రయోగించడం పట్ల అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-ఉరవకొండ: డిమాండ్ల సాధన కోసం 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం.. ఎస్మా ప్రయోగిస్తూ ఆదేశాలు జారీ చేయడంపై అంగన్వాడీలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఉరవకొండలో గాంధీ విగ్రహం ముందు ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా మౌన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం, జీతాలలో కోత విధించడం పట్ల అంగన్వాడీల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు తమను అదిరించి, బెదిరించి ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. తమకు కనీస వేతనం 26,వేలు ఇచ్చి తీరాలని లేదంటే అప్పటివరకు సమ్మె చేసి తీరతాం అని వారు పేర్కొన్నారు. అత్యవసర విధులు అనుకుంటే, తమకు అందాల్సిన హక్కుల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి, మధుసూదన్ నాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రికి అంగన్వాడీల నిరసన సెగ

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర శిశు సంక్షేమ మహిళా సంక్షేమ శాఖ

మంత్రి ఉషశ్రీ చరణ్ పట్టణంలోకి రాగానే అంగన్వాడీలు కాన్వాయ్‌కి ఎదురు వెళ్లి తమ నిరసన తెలియజేశారు. పోలీసులు తోపులాటలు మరవపల్లి గ్రామానికి చెందిన నారాయణమ్మకు దెబ్బలు తగిలి ఆసుపత్రిలో చేరింది ప్రథమ చికిత్స చేయించారు. అంగన్వాడీలు మాట్లాడుతూ తమ సమస్యలను మాట్లాడే తీరిక లేక డిమాండ్లను వినే తీరిక లేక మంత్రి వెళ్లిపోయారని యూనియన్ నాయకురాలు బావమ్మ తెలిపారు.

అయోధ్య అక్షింతలు ఊరేగింపు..

అక్షింతలను ఊరేగిస్తున్న మహిళలు

విశాలాంధ్ర-ఉరవకొండ : అయోధ్య నుండి శ్రీ రామ తీర్థ ట్రస్ట్ ద్వారా వచ్చిన అక్షింతలను శనివారం ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. స్థానిక కందారమ్మ దేవాలయమునకు వచ్చిన అక్షింతలను ఆలయ నిర్వాహకురాలు రమాంజినమ్మ ద్వారా మూగబసవన్న కట్ట నుండి మహిళలు హారతులతో ఊరేగింపు చేశారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.

విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు విగ్రహ నిర్మాణానికి బొమ్మన హల్‌లో స్థలం కేటాయించాలని శనివారం గ్రామ సర్పంచ్ వన్నమ్మ భర్త లాల స్వామికి మండల కురువ సంఘం అధ్యక్షులు పరమేశ్వర ఆధ్వర్యంలో గ్రామ కురుబ సోదరులు వినతిపత్రం అందజేశారు. బొమ్మనహాళ్ లో పాండురంగ స్వామి దేవాలయం వద్ద గాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద గాని భక్త కనకదాసు విగ్రహ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారు కోరారు. విగ్రహ నిర్మాణానికి పంచాయతీ తీర్మానం చేసి స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహల్లి కురుబ సోదరులు మైలాపురం నాగరాజు, లోకేష్ ,నీళ్ల నాగరాజు, ఫోటో బసవరాజు, మైలాపురం హనుమంతు రెడ్డి ,మైలాపురం రుద్ర, మల్లికార్జున, సుంకన్న పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరులో శనివారం పెంచిన పెన్షన్లను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు, లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రూ.3 వేలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సుశీలమ్మ, ఎంపీపీ దేవి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఒంటికాలుపై అంగన్వాడీ వర్కర్స్ నిరసన..

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: తమ సమస్యలను తక్షణ పరిష్కరించాలని రాయదుర్గం పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు అంగన్వాడీలు ఒంటి కాలు పై నిల్చుని వినూత్న రీతిలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాధమ్మ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం కి 26వ రోజులు కావస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదన్నారు.

తామేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, సీఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను మాత్రమే నెరవేర్చమని కోరుతున్నామన్నారు..తమ సమస్యలు పరిష్కరించేంతవరకు తగ్గేదేలే అని హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడీ వర్కర్స్ పడుతున్న బాధలు కష్టాలు కనిపించడం లేదా అంటూ ఆవేదన చెందారు.

ప్రజా చైతన్యయాత్రలో రాప్తాడు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాప్తాడు: ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్రలో రాప్తాడు మండలం టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ధర్మవరం ఎమ్మెల్యేగా పరిటాల శ్రీరామ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కురుబసాధికార సమితి కన్వీనర్ గంగలకుంట రమణ, హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగలకుంట కిష్ట, ఆకులేటి అశ్వర్థ పాల్గొన్నారు.

స్నాతకోత్సవంలో.. పాత్రికేయులకు తప్పని నిరీక్షణ..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం 13వ స్నాతకోత్సవంలో గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం పాత్రికేయులను భోజనానికి ఎన్టీఆర్ ఆడిటోరియంలోని రెండవ భవనానికి వెళ్లాలని అధికారులు సూచించారు. అనంతరం భోజనం కోసం వెళ్ళిన పాత్రికేయులకు గంటసేపు అక్కడే నిలుచుని.. క్రమశిక్షణతో మౌనం పాటిస్తూ.. పాత్రికేయులు నిరీక్షించ పరిస్థితి నెలకొన్నది. అధికారుల సమన్వయ లోపం, ఫుడ్ కమిటీ డైరెక్టర్లు, మెంబర్లు, క్యాటరింగ్ సిబ్బంది నిర్లక్ష్యపు వైఖరి వల్ల ఈ పరిస్థితి నెలకొన్నది. చివరికి మాజీ పి ఆర్ ఓ శ్రీనివాసరెడ్డి, పిఆర్ ఓ కార్యాలయ సిబ్బంది వడ్డించే పరిస్థితి నెలకొన్నది. మీడియాకు కేటాయించిన భోజనశాల రెండవ భవనంలోకి పోలీస్ సిబ్బంది బృందం రావడంతో పాత్రికేయులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మొదటి ఫ్లోర్ లోను క్యాటరింగ్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో కాన్వొకేషన్కు వచ్చినవారు వడ్డించుకునే పరిస్థితి తీసుకొచ్చారు. బాధ్యులైన అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు.

26 రోజు అంగన్వాడీ వర్కర్ల సమ్మె...

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు శనివారం నిరవధిక సమ్మెను ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ మాట్లాడుతూ మా డిమాండ్స్ ను పరిష్కరించాలని నిరసన చేస్తున్న మా పై చర్యలకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు అంగన్వాడీల నెలవారీ జీతం లో కోత విధిస్తూ 8050 వారి ఖాతాలో జమ చేయడం హేయమైన చర్య అన్నారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని,గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టీఏ, డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్తలు జయంతి,నారాయణమ్మ, అనిత పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల వేతనాలు ఎంతకీ పెంచకపోవడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్లక్ష్య వైఖరిని విమర్శిస్తూ శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చినా అంగన్వాడి కార్యకర్తలు ఉరితాళ్లు బిగించుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షురాలు పార్వతి కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.

పచ్చదనానికి కృషి చేయండి..

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పచ్చదన అభివృద్ధికి కృషి చేయాలని పర్యావరణ వేత భాస్కర్ నాయుడు తెలిపారు. కొత్తచెరువులోని నారాయణ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ వాటి విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చెట్లను పెంచడం ద్వారా ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుంది అని, ఇది మానవులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు స్కూలు వద్ద ఇంటి వద్ద తప్పక మొక్కల నాటాలని వారికి సూచించారు. వీటి పెంపకం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించుకోవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గురు ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్నేహపూర్వక కలయిక..

విశాలాంధ్ర- రాప్తాడు: జనసేన పార్టీ రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జి సాకే పవన్ కుమార్ ఆహ్వానం మేరకు, ఆయన నివాసానికి మాజీ మంత్రి పరిటాల సునీత, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బికె పార్థ సారథి, ఇతర టీడీపీ నాయకులతో కలసివెళ్ళి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.

వృద్ధాశ్రమంలో సరుకుల వితరణ

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలో గల సహస్ర ప్రణామ్ వృద్ధాశ్రమంలో అనాధలకు, వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్ ల తో పాటు వంటకు కావలసిన ముడి సరుకులను హెచ్.డి.బి ఫైనాన్స్ లిమిటెడ్ వారు శనివారము అందించారు. ఉడతా భక్తితో కొంత సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో హెచ్‌డిబి ఫైనాన్స్ లిమిటెడ్ వారు, సహస్ర ప్రణామం వృద్ధాశ్రమంలో అనాధలకు వృద్ధులకు పండ్లు బిస్కెట్లతో పాటు వంటకు కావలసిన ముడి సరుకులు ఇచ్చారు. ముందుకొచ్చి వారి దయా హృదయంతో వీటిని పంపిణీ చేయడం చాలా ఆనందకరమని ఆశ్రమం నిర్వాహకులు ఆదిత్య అన్నారు. సహాయం చేసిన హెచ్.డి.బి ఫైనాన్షియల్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ యస్. జర్గీష్ బాషా, మధుసూదన్ ప్రసాద్, పి . మల్లికార్జున, సేల్స్ మేనేజర్, స్టాఫ్ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

'పింఛన్ల పెంపు' మహోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఎ.నారాయణపురంలో శనివారం పింఛన్ల పెంపు మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేలకు పెంచినట్లు చెప్పారు. పేదల సంక్షేమం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. . టీడీపీ హయాంలో ఇలాంటి పథకాలు అందాయా? అని ప్రశ్నించారు. మరోసారి జగన్‌ను సీఎం చేసుకుందామని, వైసీపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. జగన్ సీఎంగా ఉన్నంత వరకు సంక్షేమ పథకాలు ఆగవని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగేంద్ర, శృతి, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నేత రామసుబ్బారెడ్డి, వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు హాజీ, సత్తెన్న, వేణు, మురళిమోహన్, నాగార్జున, మనోజ్‌రెడ్డి, లక్ష్మినారాయణ, పెద్ద లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉషశ్రీ కు ఘన స్వాగతం పలికిన గోరంట్ల రాజారెడ్డి

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ సత్యసాయిజిల్లా పెనుకొండ నూతన సమన్వయకర్త గ నియమించబడి శనివారం పెనుకొండకు వచ్చిన మంత్రి ఉషశ్రీ చరణ్ కు ఘన స్వాగతం లభించింది,ఇందులో భాగంగ గోరంట్ల ఉప సర్పంచు రాజారెడ్డి తన సొంత ఖర్చులతో 50 వాహనాలలో వైసిపి శ్రేణులను పిలుచుకు వచ్చారు,పెనుకొండ మండలం అమ్మవారిపల్లి వద్ద జైజగన్,జై ఉషమ్మ అంటు నినాదాలు చేసారు,రాజారెడ్డి అభిమానులు రాజారెడ్డి,గంపల రమణారెడ్డిని తమ భూజాలపై ఎత్తుకుని జై వైయస్ఆర్ అంటు నినాదాలు చేసారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాణంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వామి భక్తులు శనివారం ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరుతున్నట్లు గురుస్వాములు వెటర్నరీ డాక్టర్ రాజు తెలిపారు. మండల కాలం నిష్ఠ నియమాలతో స్వామివారి నిత్యం భజనలతో భక్తిశ్రద్ధలతో పూజించా మని, అలాగే శబరిమలకు బయలుదేరి స్వామి వారికి ఇరుముడి సమ ర్పించి మణి కంఠ స్వామివారి దర్శించుకుని ఆశీస్సులు పొందుతామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు నంజుండప్ప, మంజునాథ్, రాజు పాల్గొన్నారు.

పీహెచ్సీని సందర్శించిన టాస్క్ ఫోర్స్..

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి ప్రాథమిక కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్‌ఫోర్సు బృందం శనివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని జాతీయ పథకాలు గురించి అదేవిధంగా కంచిసముద్రం రోడ్డులో వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పిల్లల ఆరోగ్యం గురించి, కిశోర్ బాలికల హెచ్చి శాతాన్ని పరీక్షించి విద్యార్థులందరికి సూచనలు తెలియజేసారు. అనంతరం గ్రామ సచివాలయం -2ను సందర్శించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ కేసికే. నాయక్, డిపిఓ నాగరాజు, ఎస్ఓ కళాధర్, ఐడియస్పి ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్బారావుతో పాటు వైద్యాధికారులు వెంకట చిరంజీవి, రాజ్కుమార్లు పాల్గొన్నారు..

అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శనివారం ధర్మవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంద ర్భంగా జానపాటి మోహన్ స్నేహితులు సోమశేఖర్,రంగన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు .

నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన కమిషనర్ ..

విశాలాంధ్ర - హిందూపురం: గ్రామ వార్డు సచివాలయ దివ్యాంగజన్ ఎంప్లాయిన్ అసోసియేషన్ నూతన 2004 క్యాలెండర్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా, హిందూపురం పురపాలక సంఘంలోని కమిషనర్ చాంబర్‌లో, రాష్ట్ర అధ్యక్షుడు అశ్వర్థ, మునిసిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల నాయకులు మునిసిపల్ జేఏసీ అధ్యక్షులు బండి ఆనంద రాజు, జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, జూలియస్ జీయస్ డబ్ల్యూ యస్ 13/2020 రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సిరాల చంద్ర, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జయప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శరణ్, హిందూపూర్ అర్బన్ ప్రెసిడెంట్ హరినాథ్, శ్రీకాంత్, సుధాకర్, మనోహర్, రాము, లోకేష్, హరీష్ తోపాటు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం..

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని పెన్నాహెూబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకి లో కొలవ దీర్చి ఆలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

రాష్ట్ర రజక సాధికారిక కమిటీ సభ్యురాలిగా శోభ ..

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: టీడీపీ రాష్ట్ర రజక సాధికారిక కమిటీ సభ్యురాలిగా శోభను నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా రజక సాధికారిక కమిటీ సభ్యురాలు శోభ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరికి పుష్పగుచ్ఛం అందజేసి తనను నియమించినందుకు అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ రెడ్డి, హసీనా, సుజాత, పాల్గొన్నారు

మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలోని తలమర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నంజి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి, గ్రామానికి వెళ్లి మృతునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మీరు ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అందాల్సినవి త్వరగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భర్త రెడ్డప్ప రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వైసీపీ పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోనే నాగిరెడ్డిపల్లి రోడ్‌లో గుడిసెల్లో నివాసముంటున్న వారికి, నల్లకొండలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు సత్యసాయి బాబా భక్తురాలు సహకారంతో కిత్మాత్ ఏ కలుగు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షామీర్, వీటిని వారికి శనివారం పంపిణీ చేశారు. 80 కుటుంబాలకు ఈ నూతన వస్త్రాలను అందజేశారు. బాబా భక్తుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో షాకీర్, రాజు, సాయి, శ్రావణ్, సోహెల్ పాల్గొన్నారు.

ఇంటింటికీ రామయ్య అక్షింతలు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని అంబేద్కర్ నగర్లో శనివారం బిజెపి పట్టణ అధ్యక్షుడు ఎం. ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం, ప్రపంచ నలుమూలల ఉన్నటువంటి హిందూవులు ఎదురు చూస్తున్నటు వంటి అయోధ్యలో రామ మందిర నిర్మాణం. శ్రీరామచంద్ర మూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పూజించిన అక్షింతలను దేశం మొత్తం పంపిణీ చేయాలని అయోధ్య రామాలయ ట్రస్ట్ వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఇంటింటికి అక్షింతలు, కరపత్రాలను పంపిణీ చేశామన్నారు. ఈ నెల 22వ తేదీ అయోధ్యలో శ్రీరామచంద్ర మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ రోజు ప్రతి ఒక్కరూ ఐదు దీపాలను వెలిగిస్తూ పెద్ద ఎత్తున పండగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రంగనాథ రెడ్డి, ల్యాబ్ చిన్న కాలనీలోని మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.